వంటగదిలో జాగ్రత్త

ప్రస్తుతం ఏఇంట్లో చూసినా లిక్విట్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి)తో వంట చేయడమే కనిపిస్తుంది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన వంటగ్యాస్ నేడు గ్రామాల్లోనూ విస్తరించింది. ఎంతో ప్రాముఖ్యమున్న వంటగ్యాస్ వినియోగంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ఎందుకంటే ప్రమ ఆదవశాత్తు పేలితే ప్రాణ, ఆస్తి నష్టాలు తీవ్రంగా ఉంటాయి. ఇలాంటి తరుణంలో వంట గ్యాస్‌వాడకంపై వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.

గ్యాస్ సిలిండర్లతో అప్రమత్తతో మెలగాలి
నిత్యం స్టౌవ్, సిలిండర్ల పరిశీలించాలి
కాలం చెల్లిన వాటిని గుర్తించి తీసేయడం మేలు

హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త: గ్యాస్ సిలిండర్ పేలుడు.. సిలిండర్ లీకై అగ్నిప్రమాదం వంటి ఘటనలు నిత్యంఎక్కడో ఒకచోట జరుగుతూ ఉన్నాయి. ఏదో మూల.. ఏదో ప్రాంతంలో గ్యాస్ ప్రమాదాల వార్తలు వింటూ ఉన్నాం. కేవలం అవగాహన లోపం.. నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణంగా తెలుస్తుంది. ఏమాత్రం అజ్ఞాత్తగా ఉన్నా గ్యాస్ సిలిండర్‌తో ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే.. చిన్నచిన్న జాగ్రత్తలు, గ్యాస్‌వినియోగంలో అప్రమత్తంగా వ్యవహరించడం వంటి వాటితో పెద్దప్రమాదాలను నివారించవచ్చు.

వంటగదిలో పాటించాల్సిన జాగ్రత్తలు.. వంటగదిలో తగినంతంత గాలి, వెలుతురు వచ్చేలా కిటికీలు ఏర్పాటు చేయాలి. గ్యాస్ స్టౌవ్‌కు ఎదురుగా మాత్రం కిటికీ ఉండరాదు. వంటగదిలో సిలిండర్ మాత్రమే ఉండాలి. కిరోసిన్, ఇతర మండే స్వభావం గల పదార్థాలు ఉంచకూడదు. అత్యవసర పరిస్థితుల్లో సిలిండర్‌ను తొలగించేందుకు వీలైనంత స్థలముండాలి. స్టౌవ్ పైభాగంలో అలమారాలు ఉండరాదు. మీగ్యాస్ సిలిండర్‌ను ఇతరులకు ఇవ్వడం శ్రేయస్కరం కాదు. గ్యాస్ స్టాక్ సంబంధించిన మరమ్మతులను డీలర్ వద్దగానీ, అనుభవం కలిగిన మెకానిక్ వద్దగానీ చేయించాలి. అంతే కానీ వ్యక్తిగత ప్రయోగాలు చేయరాదు. వంట చేసేసమయంలో పిల్లలను దగ్గరకు రానీయకూడదు. స్టౌవాడకంలో ఉన్నప్పుడు మనం వంటగదిలోనే ఉండాలి.

గ్యాస్ వాసన వస్తుంటే.. గ్యాస్ వాసన వస్తున్నట్లు అనిపిస్తే తక్షణమే రెగ్యూలేటర్, తర్వాత స్టౌవ్ ఆఫ్ చేయాలి. విద్యుత్ బోర్డులో స్విచ్‌లు వేయడం, తాకడం వంటివి చేయరాదు. అగ్నికిటీలు, తలుపులు తెరిచి ఉంచాలి. రెగ్యూలేటర్‌ను వేరుచేసి సిలిండర్‌పై సేఫ్టీ కప్ పెట్టి సురక్షిత ప్రదేశంలో ఉంచాలి. గ్యాస్‌లీకవుతున్నట్లు భావిస్తే ప్రమాదాల నివారణకు దగ్గరలోని అగ్నిమాపక కేంద్రాలకు, డీలర్లకు ఫోన్ చేయాలి.

వినియోగంలో ఇవి తప్పనిసరి.. గ్యాస్ సిలిండర్ నాబ్‌కి కంపెనీ సీల్ వేసి పంపుతుంది. అలాగే సీల్ వేసిన గ్యాస్‌నే తీసుకోవాలి. సీల్ లేకుండా ఊడిపోయినట్లు ఉంటే తిరస్కరిచాలి. సిలిండర్‌ను ఎప్పుడూ నిలువుగానే ఉంచాలి. పడుకోబెట్టడం..పక్కకు వంచి ఉంచడం చేయరాదు. గ్యాస్ సిలిండర్ క్రమం తప్పకుండా పరిశీలిస్తు ఉండాలి. వంట పూర్తయ్యాక వెంటనే రెగ్యూలెటర్ వద్ద ఆఫ్‌చేయాలి.సిలిండర్ వినియోగించని సందర్భాల్లో ప్లాస్టిక్ మూతపెట్టేయాలి. ఖాళీదైనా ఇలాగే చేయాలి. రబ్బరు ట్యూబ్‌కు ఏవిధమైన కవర్‌ని తొడగరాదు. సిలిండర్‌ను గాలి, వెలుతురు ఉండే ప్రదేశంలోనే ఉంచాలి. గ్యాస్‌పరికరాలను ప్రతిరెండేళ్లకు ఒకసారి పరీక్షిస్తూ ఉండాలి. నాణ్యమైన స్టౌలు వాడాలి. సిలిండర్‌కు రెగ్యూలెటర్ బిగించే చోట ఒక రబ్బర్ వాచర్ ఉంటుంది. వాచర్ సరిగ్గా లేకపోతే రెగ్యూలేటర్ బిగించిన తర్వాత గ్యాస్ లీకవుతుంది. కాబట్టి డెలివరీ బాయ్స్ సిలిండర్ ఇచ్చినప్పుడు దానిపై ఉన్న సీల్‌ను అతనిముందే తొలగించండి. వాచర్ సరిగ్గా ఉందో లేదో చెక్ చేయాలని కోరండి. వారి వద్ద రెగ్యూలేటర్ ఉంటుంది. దాన్ని సిలిండర్‌కు బిగించి పరిశీలిస్తారు. గ్యాస్ లీకవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే రబ్బర్ వాచర్ మార్చి మరోసారి చెక్ చేస్తారు.

సిలిండర్‌పై నంబర్లను పరిశీలించాలి.. రీ-క్వాలీబ్రేషన్ పరీక్షకు సంబంధించి ప్రతి సిలిండర్‌పైబాగాన ఉన్న సపోర్టుల్లో ఏదో ఒక దానిపై లోపల వైపున ఎబిసిడిల అక్షరాలతో ఒకకోడ్‌తోపాటు రెండునెంబర్లు సంవత్సరానికి సంబంధించినవి సూచిస్తారు. నాలుగు అక్షరాలు సిలిండర్‌కు పరీక్ష నిర్వహించాల్సిన కోడ్‌ను సూచిస్తాయి. జనవరి నుంచి మార్చి వరకు ఎ, ఏప్రిల్‌నుంచి జూన్ వరకు -బి, జూలై నుంచి సెప్టెంబర్ వరకు -సి, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు -డికోడ్‌ను కేటాయించారు. ఉదాహరణకు సిలిండర్‌పై డి-20 అని ఉంటే డిసెంబర్ 2020లో ఆసిలిండర్ జీవిత కాలం పూర్తవుతుందని అర్థం. అవిషయంలో గృహిణీలు చాలా జాగ్రత్తగా వ్యవరహించాలి.

మూడుదశల్లో రీ-క్యాలిబ్రేషన్ పరీక్ష.. గ్యాస్ సిలిండర్ల నాణ్యతకు సంబంధించి నిర్వహించే రీ-క్యాలిబ్రేషన్ పరీక్ష మూడు దశల్లో ఉంటుంది. ముందుగా విజువల్ ఇన్‌స్పెక్షన్ చేస్తారు. ఇందులో సిలిండర్ పనికిరాదని తేలితే దాన్ని ధ్వంస చేయాల్సి ఉంటుంది. లేకపోతే హైడ్రాకిల్ పరీక్షలకు పంపుతారు. అక్కడ సిలిండర్లలో నీటిని నింపి 5సార్లు ప్రెషర్ ద్వారా లీకేజీలను గుర్తిస్తారు. ఆతర్వాత వాళ్లు పరిస్థితి గమనించి నిమాటి ప్రెషర్ పరీక్ష చేస్తారు. సిలిండర్లలో గాలి నింపి ఒత్తిడిని పెంచుతారు. పరీక్షల్లో సిలిండర్ మంచిదని తేలితే దానికి ప్రజావినియోగానికి అనుమతిస్తారు. ఈపరీక్ష ఏడాదిలో 4సార్లు నిర్వహించాలి.

అందరి సహకారంతో ప్రశాంతంగా అమ్మవారి బోనాలు

సహకరించిన అన్ని శాఖలకు అభినందనలు తెలిపిన మంత్రి

మహంకాళి ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట జులై 11,ప్రభాతవార్త : అందరి సహకారంతోనే సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతర ఉత్సవాలు ప్రశాం తంగా జరిగాయని పశుసంవర్ధక మత్స్య,పాడిపరిశ్రమల అభివృద్ధి ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.మంగళవారం సాయంత్రం మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఏర్పాటు చూసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మంత్రి అభినందనలు తెలియజేసారు.మన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎవరూ ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వివిధ శాఖల ఆధ్వర్యంలో రేయింబవళ్లు శ్రమించి అన్ని ఏర్పాట్లను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు చేసినట్లు వివరించారు.ప్రధానంగా పోలీస్,ట్రాఫిక్,ఎలక్ట్రికల్, వాటర్‌వర్క్స్, ఆర్‌అండ్‌బి, దేవాదాయ శాఖ అధికారుల కృషి ఎనలేనిదని ప్రశంసించారు.బోనాల ఉత్సవాలలో శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసారని, విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు,జనరేటర్లు అందుబాటులో ఉంచారని,తెలిపారు.భక్తులు ఇబ్బందులకు గురికాకుండా వాహనాలను ఇతర మార్గలగుండా మళ్లించడం కోసం ట్రాఫిక్ పోలీసులు కూడా ఎంతో శ్రమించారని తెలిపారు. మంత్రి వెంట ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి,ఛైర్మన్ రమేష్,మహంకాళీ ఏసీపీ రమేష్,సీఐ కావేటి శ్రీనివాసులు,మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్,కమిటీ సభ్యులు కిషోర్, జగదీశ్ వర్మ,కె.ఎం.కృష్ణ,మహేందర్, చారి,దుబాయ్ శ్రీను ఉన్నారు.

వాటర్‌బోర్డులో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కొత్త వేతనాలు

రాష్ట్ర కనీస వేతన సలహాల మండలి చైర్మన్ పి.నారాయణ

ప్రసంగిస్తున్న రాష్ట్ర కనీస వేతన సలహాల మండలి చైర్మన్ పి.నారాయణ

చిక్కడపల్లి, జూలై 11 ప్రభాతవార్త: వాటర్ బోర్డులో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎంఎం ఉద్యోగులకు జీవో 14,60 ద్వారా వేతనాలు అమలు చేసేందుకే ప్రభుత్వం సానుకూలగా ఉందని రాష్ట్ర కనీస వేతన సలహాల మండలి చైర్మన్ పి.నారాయణ అన్నారు. వాటర్‌వర్క్స్ కాంట్రాక్ట్స, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్‌ఎస్ అనుబంధ కార్మిక సంఘం భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బిఆర్‌టియు) రాష్ట్ర కార్యాలయం వద్ద సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పల్లా రాజేశ్వరరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం మూలంగానే ఈ సమస్యలో కదలిక వచ్చిందన్నారు. త్వరలోనే జీవో 14, 60 ద్వారా కొత్త వేతనాల అమలు చేయడం ద్వారా 3991 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు లబ్దిచేకూరనుందని అన్నారు ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్ బాబు, బాల్‌రాజ్, నరేందర్, కమలాకర్, అనీల్; మహేష్‌రెడ్డి, హరీష్, రవి పాల్గొన్నారు.

సింహవాహిణి అమ్మవారిని దర్శించుకున్న అధికారులు

చాంద్రాయణగుట్ట, జూలై 11 ప్రభాతవార్త : లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సింహవాహిణి అమ్మవారిని ట్రాఫిక్ డిసిపి అశోక్ కుమార్, కె.ప్రసాద్, చార్మినార్ ట్రాఫిక్ ఏసిపి కె.శ్రీనివాస రావు, ఫలక్‌నుమా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్, జిహెచ్‌ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న, రాష్ట్ర మంత్రి సబితాఇంద్రా రెడ్డి ఓఎస్డీ శ్రీనివాస్ రెడ్డి పలువురు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సి.రాజేందర్ యాదవ్ వారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.మారుతీ యాదవ్, అరవింద్ కుమార్‌గౌడ్, కె.వెంకటేష్, పోసాని విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నిజాం కళాశాలలో కొత్త కోర్సులు

ప్రిన్సిపాల్ ప్రొ. బీమా

సైఫాబాద్, జూలై 11 ప్రభాతవార్త : నిజాం కళాశాలలో ఈ విద్యా సంవత్సరం(2023-24) నుంచి పలు కొత్త కోర్సులను ప్రవేశ పెట్టామని, అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామని ప్రిన్సిపాల్ ప్రొ. బి.బీమా తెలిపారు. నిజాం కళాశాలలో మంగళవారం ఆయన మాట్లాడుతూ, నిజాం కళాశాల పూర్వ విద్యార్థి, మంత్రి కెటిఆర్ సహకారంతో రూ. 25 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే బాలికల వసతిగృహాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చామన్నారు. అలాగే బాలుర హాస్టల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, కాగా నిజాం కళాశాల చారిత్రాత్మక ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని కళాశాలకు రావాల్సిన రూ. 14 కోట్ల ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 60 సీట్లతో బిబిఎ రిటైలింగ్ కోర్సు, 60 సీట్లతో బిఎస్సీ కంప్యూటర్ కోర్సును ప్రవేశ పెట్టామని వివరించారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగ ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.గీత తదితరులు పాల్గొన్నారు.

నిజాం కళాశాలలో బోనాల పండుగ

నిజాం కళాశాలలో బోనాలతో మహిళా ఉద్యోగులు, ప్రిన్సిపాల్

సైఫాబాద్, జూలై 11 ప్రభాతవార్త : నిజాం కళాశాలలో మంగళవారం బోధన, బోధనేతర ఉద్యోగులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో నాగదేవత, ఎల్లమ్మ దేవతలకు పూజలు చేసి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ బి.బీమా, వైస్ ప్రిన్సిపాల్ గంగ ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ గీత, నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘం నాయకులు కుమార్ తదితరులు హాజరై అమ్మవారికి పూజలు చేశారు. నాన్ టీచింగ్ మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం ప్రసాదాన్ని స్వీకరించి సామూహిక భోజనాలు చేశారు.

వార్డు కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండాలి: డిప్యూటీ మేయర్

సేవలకు సంబంధించి రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, జులై 11 ప్రభాతవార్త: వార్డు కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభనరెడ్డి పేర్కొన్నారు. వార్డు కార్యాలయ సేవలకు సంభందించి జీహెచ్‌ఎంసీ రూపొందించిన కరపత్రాలను శాంతినగర్‌లోని వార్డు కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ అధికారులతో కలిసి ప్రారంభించారు. వార్డు కార్యాలయ సేవలు ప్రజలకు తెలిసేలా అధికారులు చొరవతీసుకోవాలని సూచించారు. మంత్రి కేటీఆర్ మంచిసంకల్పతో ఏర్పాటు చేసినవార్డు కార్యాలయాల్లో అధికారులు తప్పనిసరిగా కార్యాలయంలో అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డిఈ సువర్ణ, ఏఈ వెంకటేష్, రోడ్డు ఇన్స్పెక్టర్ మిస్బా, సానిటేషన్ సూపర్ వైజర్ యాదగిరి పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

కంటోన్మెంట్, జూలై 11 ప్రభాతవార్త: తల్లిమందలించిందని మనస్తాపానికి గురైన ఓ యువతి రైల్ కింద పడి ఆత్మహత్య చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం కృష్ణా జిల్లా బ్రహ్మపురం ప్రాంతానికి చెందిన అల్లం పాండురంగ శ్యామల దంపతులు గత 20 యేండ్లు నుంచి ఘటకేసర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. వీరి కుమార్తె నాగ భవాని (18) ఫిర్జాదిగూడలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంది. ప్రతి నెల ఆమెకు వచ్చే జీతాన్ని క్రమం తప్పకుండా ఇంట్లో ఇచ్చే అయితే ఈ నెల జీతం ఇంట్లో ఇవ్వకపోవడంతో తల్లి మందలించడంతో మనస్తాపం చెంది సోమవారం రోజు రాత్రి అందరు నిద్రపోయిన తరువాత ఇంట్లో నుంచి వెళ్లి రైల్ కింద పడి ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చోరీకి వచ్చి విద్యుదాఘాతంతో మృతి

పేట్‌బషీరాబాద్, జూలై 11 ప్రభాతవార్త: దొంగతనానికి వచ్చిన వ్యక్తి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సుమారు 25-30 సంవత్సరాల వయస్సు ఉన్న ఓ వ్యక్తి కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల సమీపంలో ఓ ఇంటిలో దొంగతనానికి యత్నించాడు. అయితే ఆ ఇంటిలో దొంగకు ఎటువంటి ఆభరణాలు,వస్తువులు దొరకలేదు. ఇంతలో ఇంటిలోని వారి అలజడి విని దొంగతనానికి వచ్చిన వ్యక్తి సోలార్ ఫెన్సింగ్ కాంపౌండ్ గోడ దూకే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

జీడిమెట్ల,జూలై11 ప్రభాతవార్త: భర్త వేధింపులు తాళలేక ఓ గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చింతల్ శ్రీనివాస్‌నగర్‌కు చెందిన నరేష్ భార్య లక్ష్మీ, ఇద్దరు పిల్లలతో కలిసి కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే నరేష్ మద్యానికి బానిసై భార్య లక్ష్మీతో తరచూగొడవలు పడుతుండేవాడు. ఈ విషయాన్ని భార్య లక్ష్మీ పెద్దల దృష్టికి తీసుకెళ్ళగా మద్యం సేవించనని, భార్యను మంచిగా చూసుకుంటానని నరేష్ పెద్దల సమక్షంలో వాగ్దానం చేశాడు. అయినా నరేష్ తన బుద్ధిని మార్చుకోకపోగా ఫుల్‌గా మద్యం సేవించి ఈనెల 10న రాత్రి భార్యతో గొడవకు దిగడంతో మనస్తాపం చెందిన భార్య లక్ష్మీ మరుసటి రోజు ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతిరాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బంగారు ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కార్పొరేటర్ పూజలు

చిక్కడపల్లి, జూలై 11 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్‌లోని బంగారు ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆషాడం మొదటి బోనం సమర్పణ కార్యక్రమం బిజెవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘుయాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.

లెక్కల్లో తొండి.. మార్కెట్ సెస్‌కు గండి

మార్కెట్ యార్డ్‌లో కమీషన్ ఏజెంట్ల దందా
చేసే వ్యాపారానికి చెల్లించే పన్నులో భారీ వ్యత్యాసం
చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త: గ్రేటర్ పరిధిలోని మార్కెట్ యార్డుల్లో కొందరు కమీషన్ ఏజెంట్ల మాయాజాలంతో ప్రభుత్వానికి రావాల్సిన మార్కెట్ సెస్ కు గండిపడుతుంది. మార్కెట్‌లలో కమీషన్ ఏజెంట్ల వ్యవస్థలో రైతులనే కాదు ఇటు ప్రభుత్వాన్ని కూడా కొందరు కమీషన్ ఏజెంట్లు ఘోరంగా మోసగిస్తున్నారు. ఈమొత్తం వ్యవహారంలో కమీషన్ ఏజెంట్లకు కొందరు అధికారులు ములాఖత్ అవుతుండటంతో మార్కెట్ యార్డుకు రైతులు తీసుకువచ్చే ఉత్పత్తులను మార్కెట్ యార్డు గేటు వద్దనే నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ ఏమార్కెట్‌లోనూ ఉత్పత్తులను తీసుకొచ్చే లారీల సంఖ్యను గానీ, ఉత్పత్తుల లెక్కలు గానీ, నమోదు చేయడంలోనే ఈఅవినీతి దందా మొదలవుతుంది. మార్కెట్ యార్డుల గేటు వద్దనే సరుకులను తేల్చడం, లారీలను లెక్కించిన తర్వాత, అది ఏకమీషన్ ఏజెంట్ వద్దకు వెళ్తుందని నమోదు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల ఏరోజు కమీషన్ ఏజెంట్ ఏరైతు ఉత్పత్తిని ఎంతకు అమ్మిపెట్టాడన్నది లెక్కించాల్సి ఉంటుంది. ఈ లెక్కల ఆధారంగానే సదరు కమీషన్ ఏజెంట్ల వ్యాపారంపై మార్కెట్ కమీటీలు 1శాతం సెస్ (పన్ను) వసూలు చేయాల్సి ఉంటుంది. ఇలా రోజువారీగా ఆయా కమీషన్ ఏజెంట్ల వ్యాపారాన్ని లెక్కించడానికి ప్రత్యేకంగా ప్రతి మార్కెట్‌లోనూ సూపర్‌వైజర్లు ఉంటారు. కానీ వారిలో చాలామంది కమీషన్ ఏజెంట్లతో కుమ్మక్కై పోతున్నారు. దీంతో వారి లెక్కలు సరిగ్గా చూపించలేకపోతున్నారు. ఏటా నగరంలోని అన్ని మార్కెట్‌లలో కలిపి దాదాపు రూ.30కోట్లకు పైగా ఆదాయాన్ని కోల్పోతున్నట్లు సమాచారం. ఈ అక్రమ కార్యకలాపాల వల్ల కొందరు కమీషన్ ఏజెంట్లు, మార్కెట్ కమీటీ సిబ్బంది లక్షల రూపాయలు అందినకాడికి దండుకుంటున్నారు.

ఎంట్రీల్లో కనిపించని పర్యవేక్షణ.. కమీషన్ ఏజెంట్ల అక్రమాలను కట్టడిచేసేందుకు ఆయా మార్కెట్ గేట్‌వద్దనే చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసినా అవిచాలా మార్కెట్‌లలో కనిపించడం లేదు. ప్రత్యేకించి మార్కెట్‌లలోని కార్యకలాపాలన్నీ తెల్లవారుజామునే ప్రారంభమవుతాయి. వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి రైతులు ఉత్పత్తులను మార్కెట్‌లకు తరలిస్తారు. ప్రతి మార్కెట్ యార్డులోనూ ఎంట్రీ సమయంలోనే సరుకు తెచ్చే లారీలు,ట్రక్కులు రికార్డు చేయాల్సి ఉంటుంది. ఇందులో లారీ నెంబరు, అది ఏ కమీషన్ ఏజెంట్ వద్దకు వెళ్తుంది..? ఏరైతు ఎక్కడి నుండి తీసుకువచ్చాడు. అన్న వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ కచ్చితంగా నమోదు చేస్తే కమీషన్ ఏజెంట్ల అక్రమాలను అరికట్టడానికి అవకాశం ఉంటుంది. కానీ మలక్‌పేట్ వంటి మార్కెట్ల గేట్ వద్ద చెక్‌పోస్ట్ ఉన్నా అక ్డ కూడా పెద్దఎత్తున అవినీతి జరుగుతోంది. కొందరు కమీషన్ ఏజెంట్లను ఇక్కడి సిబ్బందిని మేనేజ్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక మిగిలిన మార్కెట్‌లలో వచ్చే లారీలను నమోదు చేయడం లేదు. కానీ ఆయా మార్కెట్‌లకు ఉన్నతాధికారులు రాకపోవడం కేవలం కిందిస్థాయి సిబ్బందే ఈ వ్యవహారాన్ని పర్యవేక్షిస్తుండటంతో పెద్దఎత్తున అవినీతికి తావిస్తోంది.

అక్రమ మార్గాలివే.. ప్రతి మార్కెట్‌లోనూ రైతులు తీసుకువచ్చే ఉత్పత్తులను అమ్మిపెట్టి వారికి గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతో కమీషన్ ఏజెంట్ల వ్యవస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లు గుడిమల్కాపూర్, ఎల్‌బీనగర్, మాదన్నపేట్, బోయిన్‌పల్లి వంటి మార్కెట్‌లతోపాటు గ్రెయిన్ మార్కెట్‌లైన మలక్‌పేట్, ఉస్మాన్‌గంజ్, బేగంబజార్ ప్రస్తుతం కమీషన్ ఏజెంట్ల వ్యవస్థ కొనసాగుతుంది. వీరంతా కూడ రైతులకు వారు తీసుకువచ్చిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకల్పించివారి నుండి 4శాతం కమీషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రతి ఏజెంట్ కూడా రోజువారిగా చేసే వ్యాపారంపై మార్కెట్ కమిటీకి 1శాతం సెస్‌ను చెల్లించాలి. ఒక్కో కమీషన్ ఏజెంటు కనీసం రోజుకు రూ.50 వేలకు తక్కువ వ్యాపారం చేయడు. కొందరైతే 4నుండి 5లక్షల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. కానీ కొందరు కమీషన్ ఏజెంట్లు తాము చేసే వ్యాపారంలో 20నుండి 25శాతం మాత్రమే రికార్డుల్లో చూపిస్తున్నారన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల రోజూ లక్షరూపాయల వ్యాపారం నిర్వహించేవారు కేవలం 20నుండి 25వేలు మాత్రమే రికార్డుల్లో చూపించి మార్కెట్ సెస్‌ను చెల్లిస్తున్నారు. అంటే ఒక్కో వ్యాపారి ఏడాదికి దాదాపుగా కోటి రూపాయలకు పైగానే వ్యాపారం నిర్వహిస్తున్నా రికార్డల్లో స్వల్పంగా చూపిస్తున్నారు. ఈఅక్రమ వ్యవహారం వల్ల మార్కెటింగ్ శాకకు కోట్లలో నష్టం వస్తుంది. సెస్ ద్వారా వచ్చే ఆదాయం కంటే దాదాపు నాలుగింతలు కమీషన్ ఏజెంట్ల జేబుల్లోకి వెళ్తున్నట్లు సమాచారం. ప్రతి మార్కెట్‌లో కమీషన్ ఏజెంట్ల వ్యాపారాన్ని పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్లు కొందరు అవినీతిపరులతో చేతులు కలుపుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నేడే లాల్‌బజార్ బోనాల జాతర

లాల్ బజార్ అమ్మవారు

తిరుమలగిరి, జూలై 11 ప్రభాతవార్త: అత్యంత ప్రసిద్ధిగాంచిన లాల్‌బజార్ మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు అధికారులు అమ్మవారి అలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి జాతర తరువాత అత్యంత పెద్ద జాతరగా లాల్ బజార్ మహంకాళి అమ్మవారి ఆలయంలో జరుగుతుంది. సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయం నుంచి అనవాయితీగా వచ్చే పసుపు, కుంకుమ మంగళవారం లాల్‌బజార్ మహంకాళి అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ఘటాల ఊరేగింపు ప్రారంభమైంది. లాల్ బజార్ మహంకాళి అమ్మవారి జాతర మంగళవారం నుంచి గురువారం వరకు జాతరను జరుపుకునేందుకు అంగరంగ వైభవంగా అమ్మవారి ఆలయాన్ని రంగుల అలంకరణతో తీర్చిదిద్దారు. అమ్మవారి ఆలయాన

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

రూ.30లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

దుండిగల్, జులై 11 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులోని వివిధ కాలనీలలో రూ,30లక్షలతో నూతనంగా చేపట్ట నున్న సిసిరోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళ వారం చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ శంకుస్థాపన చేశారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సి పాలిటీ పరిధి ఆయా వార్డుల్లో ప్రజావసరాలకు అనుగుణంగా మౌళికవసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అన్ని వార్డుల అభివృద్ధియే లక్ష్యం గా పనిచేస్తున్నామని, వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తూ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం వార్డులో పర్యటించి స్థానికులు ఎదుర్కోంటున్న సమ స్యలను స్వయంగా అడిగి తెలుసుకొని త్వరితగతిన పరిష్కరిస్తానని హామినిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, అనంతస్వామి, లక్ష్మీఆంజనేయులు, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు మనోజసుధాకర్, వార్డు అధ్యక్షులు రమేష్, నవీన్, మాజీ ఉపసర్పంచ్ అమర్, మాజీ వార్డు సభ్యులు విజయ్‌కుమార్, బాలక్రిష్ణ, నాయకులు ఆంజనేయులు, హన్మంతరావు, ప్రేమ్‌కుమార్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలవుతున్నాయి

మంత్రి తలసాని

బోనాల వేడుకలకు చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో గజ్జెల నాగేశ్, లాస్య నందిత తదితరులు

కంటోన్మెంటోన్మెంట్,జూలై 11 ప్రభాతవార్త: ఆషాడమాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు, అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆర్థిక సహాయం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 211 దేవాలయాలకు రూ.56 లక్షల 13 వేల రూపాయల చెక్కులను మంత్రి తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మాజీ కార్పోరేటర్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణ, బిఆర్ఎస్ నేతలు పనస సంతోష్, దేవదాయ, ధర్మాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు మంజూరు చేయాలి

బాలానగర్ ఏఎస్ఓ నందినికి వినతి పత్రం అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జూలై11 ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని బాలానగర్‌లోని సహాయ పౌరసరఫరాల శాఖ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ మంగళవారం బీజేపి నాయకులతో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేస్తూ రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రారంభించాలని బాలానగర్ ఏఎస్ఓ నందినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 45వేల రేషన్ కార్డులు మంజూరు చేయించానని, గత 9ఏళ్లుగా పరిపాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేయకపోవడమే కాకుండా సవరణలకు కూడా అవకాశం కల్పించడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బుచ్చిరెడ్డి, జేకేశేఖర్‌యాదవ్, శ్రీనివాస్, రఘుపతి, వెంకటరమణ, రవి, శేఖర్ ముదిరాజ్, సురేష్‌రెడ్డి, జగన్మోహన్‌రావు, సతీష్, పున్నారెడ్డి, రాజేశ్వర్‌రావు, దుర్యోధన్‌రావు, సుధ, అలివేలు, రాజిరెడ్డి, వెంకటేష్, భానుచందర్, సునీల్ పాటిల్, హనుమాన్ కచవా, లక్ష్మీనారాయణ, విజయ్‌గుప్త, నర్సింగరావు, మధుసూధన్, నరేష్‌గౌడ్, సందీప్, చిలుక, షాకీర్, శ్రీను, సంతోష్, శ్రీకాంత్, నర్సింహచారి, రవి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం అమ్మకాలపై ఫిర్యాదు

బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేష్‌కు వినతీ పత్రం అందజేస్తున్న బిజేపి హైదారాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు

యూసుఫ్‌గూడ, జూలై 11, ప్రభాతవార్త : నిషేదిత మాదకద్రవ్యాలు అక్రమ మద్యం అమ్మకాలపై బోరబండ పోలీస్‌స్టేషన్‌లో బిజేపి నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం బిజేపి హైదారాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎమ్ గౌతమ్‌రావు ఆధ్వర్యంలో బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిషేదిత మాదక ద్రవ్యాలు అక్రమ మద్యం(బెల్ట్‌షాప్) ద్వారా బోరబండ పరిసర ప్రాంతాలలో అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలంటూ సబ్ ఇన్స్‌పెక్టర్ మహేష్‌కి వినతీపత్రం అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ గౌతమ్‌రావు మాట్లాడుతూ బోరబండ పరిసర ప్రాంతాలలో ఎక్కడ పడితే అక్కడ మాదక ద్రవ్యాలతో పాటు అక్రమ మద్యం విచ్చల విడిగా పెరిగిపోయాయి. వీటి ద్వారా యువత, కుటుంబాలు నాశనం చేస్తున్నారని వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కుంభాల గంగరాజు, లంకల దీపక్‌రెడ్డి, కిలారి మనోహర్, ప్రేమ్‌కుమార్, కొలన్ సత్యనారాయణ, అట్లూరి రామకృష్ణ, బోరబండ డివిజన్ బిజేపి అధ్యక్షులు కొత్త వెంకటేష్, కీర్తిరెడ్డి, కాట్రాజ్ రాజ్‌కుమార్, గణేష్ గౌడ్, కుమార్‌నాయక్, రాజేందర్‌నాయక్, షర్మిల జాదవ్, కృష్ణమోహన్, పూజారి శరణ్‌రెడ్డి, మన్మదరావు, అనూప్‌కుమార్, మధు, బిందు, అనంతలక్ష్మీ, రతన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్ధమనోహరం నయనానందకరం శ్రీమయూరి నృత్యోత్సవం



నాట్యభారతి, నాట్యజ్యోతి పురస్కారగ్రహీతలతో వేదాంతం రాధేశ్యామ్, రామ్‌దాస్, రాగిణి తదితర అతిథులు

రవీంద్రభారతి, జూలై 11 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సేవాసంస్థ శ్రీ మయూరి నృత్యాలయ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో గురువందన నృత్యోత్సవం, ప్రముఖ నాట్యగురువు లకు నాట్యభారతి, నృత్యప్రదర్శనలు కావించిన వారి శిష్యులకు నాట్య జ్యోతి పురస్కారాల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగి చిన్నారి నాట్య కళాకారిణులు ప్రదర్శించిన పలు నృత్యాంశాలతో నృత్యప్రదర్శనలు మనోహరంగా, నయనానందకరం కావిస్తూ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొని మంత్రముగ్ధులను జేశాయి. నాట్యశ్రీ ఉదయశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డా. వేదాంతం రాధేశ్యామ్ నాట్యం మోక్ష సాధనమని, నృత్యం మానసిక ఉల్లాసాన్ని, వికాసాన్ని, శారీరక ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగిస్తాయని స్పష్టంచేస్తూ విశిష్ట అతిథులు హైదరాబాద్ అదనపు డిజిపి రామ్‌దాస్ తేజావత్, ప్రముఖ నటి రాగిణి, నిర్వాహకులు రామ్‌కుమార్, నందిత లక్ష్మి, శ్రీదేవి తదితరులతో కలిసి ప్రఖ్యాత నాట్యగురువులు సాయిమాధవి, విమల, సత్యనారాయణ, ఉదయశ్రీ, లలిత ధనలక్ష్మి, దీపిక, మధుబాబు, డా. ఎస్.పి.కృష్ణకుమారి, భానుప్రమీల, స్వప్న ప్రవీణ్, భవాని, మాధురి, ప్రశాంతి, అంజలిరెడ్డి, సాయిశిల్ప, మేఘన, శివాని, తేజశ్రీ, ప్రశాంత్, శృతి, స్వప్నలత, సవిత సత్కరించారు.

ఫ్యూచర్ సర్వీస్ కార్యాలయంపై దాడి.. ఫర్నీచర్ ధ్వంసం

ఎల్.బి.నగర్, జులై 11 ప్రభాతవార్త : ఓ ప్రైవేట్ కార్యాలయంపై దాడి జరిగింది. దిల్‌సుక్‌నగర్ ఫ్యూచర్ సర్వీస్ కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన సంఘటన సరూర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దిల్‌సుక్‌నగర్‌లోని లింగాల కాంప్లెక్స్‌లో గత కొన్ని సంవత్సరాలుగా వివేక్‌కుమార్‌పాండే అనే వ్యక్తి ఫ్యూచర్ సర్వీసెస్ పేరుతో బిపిఓ, కాల్ సెంటర్, హెచ్‌ఆర్ సర్వీసెస్, నెట్‌వర్క్‌లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాడు. ఇదే కాంప్లెక్స్‌లోని మూడవ అంతస్తులో ఉండే ఇన్ఫినిట్ సొల్యూషన్ పేరుతో నిర్వహించే ఇనిస్యూట్ ఓనర్ సన్నీ మంగళవారం మధ్యాహ్నం సమయంలో దాదాపు 25 మంది అనుచరులను తీసుకువచ్చి వివేక్‌కుమార్‌పాండే కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. దాడి జరుగుతున్న సమయంలో కార్యాలయంలో పని చేసే ఉద్యోగునిలు అడ్డుపడే ప్రయత్నం చేశారు. దీంతో వారిని నానా బూతులు తిట్టి బెదిరించారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను లాప్టాప్ ధ్వంసం చేశారు. దీంతో నిర్వాహకుడు వివేక్‌కుమార్‌పాండే సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జులై 11 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డుగా తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడం, విద్యుత్ లైన్ల మరమ్మత్తులలో భాగంగా దొమ్మరపోచంపల్లి, గాగిల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం(12-07-2023) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకట నలో పేర్కొన్నారు. 11కెవి గాగిల్లాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9గంల నుండి మధ్యాహ్నం 1గంల వరకు, 11కెవి సుందర ఆశ్రమం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 4గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు దుండిగల్, నాగలూర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని సమస్యను గుర్తించి వినియోగ దారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉండే నీటిని బోరు ద్వారా బయటకు తరలించాలి

ఎమ్మెల్యే మాధవరం

చికోటిగార్డెన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జులై 11,ప్రభాతవార్త : లోతట్టు ప్రాంతాల్లో నిల్చి ఉండే వర్షపు నీటిని ఆ నీటిని అక్కడి నుంచి బోరు ద్వారా తరలించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ చికోటి గార్డెన్ లో ఎమ్మెల్యే స్థానిక కార్పోరేటర్ మహేశ్వరి తో కలిసి పర్య టించారు.ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యతోపాటు ఇతరత్రా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలంటూ ఎమ్మెల్యే అధికా రులను ఆదేశించారు.అలాగే నీరు నిల్చి ఉండే ప్రాంతాలను గుర్తించి నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మహే శ్వరి, డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్,బీ ఆర్ ఎస్ నాయకులు శ్రీహరి, నరేష్,మాణిక్ పాల్గొన్నారు.

చదువుతో పాటు పోటీ పరీక్షలలో విద్యార్థులు విజయం సాధించాలి: మార్కండేయ

హైదరాబాద్, జూలై 11 ప్రభాతవార్త : విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువుతో పాటు పోటీ పరీక్షలలో విజ యం సాధించేందుకు కృషి చేయాలని భాష్యం విద్యా సంస్థల జెడ్ఈఓ మార్కండేయ అన్నారు. మంగళవారం హబ్సీగూడ భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో హరిహరా కళాభవన్‌లో నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ఈఓ మార్కండే యతో పాటు, ప్రిన్సిపల్ దుర్గాదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, జానపద గేయాలు, సినిమా నృత్యాలు పలు అంశాలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు సత్ప్రవర్తన నైతిక విలువల గురించి బోదించారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సాహిస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలన్నారు. వారు అన్ని రంగాలలో రాణించాలన్నారు. వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

ఉభయ తెలుగురాష్ట్రాల సొండి కులస్తులను జాబితాలో చేరుస్తాం

ఓబిసి యువమోర్చ జాతీయాధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

నాంపల్లి, జూలై 11 ప్రభాతవార్త : ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సొండి కులస్తులు అన్యాయానికి గురై ఎన్నో సమస్యలు, ఆర్థిక దుస్థితితో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని అన్ని విధాలా ఆదుకోవడానికి ఈ నెల 20నుండి జరిగే పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ఓబిసి చైర్మన్, సంబంధిత అధికారులతో సమీక్షించి త్వరలో వీరిని కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చేందుకు తనవంతు పూర్తి కృషి, సహా యాన్ని అందిస్తానని పార్లమెంటు సభ్యుడు, ఓబిసి మోర్చా జాతీయాధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ భరోసానిచ్చారు. తెలం గాణ రాష్ట్ర సొండి కుల సంఘం అధ్యక్షుడు కదంబాల జీవన్‌రావు, ప్రధాన కార్యదర్శి రత్నాల మురళి, ఉపాధ్యక్షు డు జి.నాగరాజు, కోశాధికారి కదంబాల ధర్మరాజు, సహ కార్యదర్శి కె.సురేష్‌కుమార్‌లు కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సూచన మేరకు ఈరోజు డా. కె.లక్ష్మణ్‌ను కలిసి వినతిపత్రం అంద జేసి తమ పరిస్థితిని ఆయనకు విశదీకరించారు. వినతిపత్రాన్ని అందుకున్న డా. కె.లక్ష్మణ్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి సొండి కులస్తులు ఓబిసి జాబి తాలో చేర్చే విషయంలో ఇప్పటికే జరిగిన ఆలస్యం దృష్ట్యా సత్వరమే చొరవ తీసుకొంటానని హామీనిచ్చారని వారు పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ బంజారాలు

తార్నాక, జులై 11 ప్రభాతవార్త: బంజారాలపై కాంగ్రెస్ విధానాన్ని ప్రకటించాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ముందు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రీనునాయ్, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటంతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ ఆదివాసి సీతక్కను సీఎ చేస్తానని ప్రకటించిన రేవంత్ రెడ్డి అధిక జనాబా ఉన్న తమ బంజారాలకు ఏమి పదవి ఇస్తారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కేవలం ఆదివాసీల ఓట్లకోసమే ఇలా ప్రకటన ఇచ్చినట్లు ఉందన్నారు.గిరిజనులపై రేవంత్ రెడ్డి వైకరి ఏమిటని ప్రశ్నించారు. ఆయన గిరిజనుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీనునాయక్ పేర్కొన్నారు. పోడుబూముల సమస్య, 10శాతం రిజర్వేషన్, తండాలను గూడాలు గ్రామపంచా యితీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, నవీన్ నాయక్, సంతోష్ నాయక్, కిరణ్‌నాయక్, భాగ్యనాయక్, వినయ్, తధితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ, నల్లపోచమ్మ అభివృద్ధికి కృషి చేస్తా

నాగులూరి సాయిబాబా

నాగులూరి సాయిబాబాను సన్మానిస్తున్న ఆలయ ప్రతినిధులు

సికింద్రాబాద్, జూలై 11 ప్రభాతవార్త : సీతాఫల్ మండి డివిజన్ మహ్మద్ గూడలోని ముత్యాలమ్మ, నల్లపోచమ్మ ఆలయ అభి వృద్ధికి తనవంతు ఆర్థిక సాయం అందిస్తానని నాగులూరి నర్సింహ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయ ఫౌండర్‌ట్రస్టీ నాగులూరి సాయిబాబా హామీ ఇచ్చారు. బస్తీవాసుల అభ్యర్థన మేరకు మంగళవారం ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహణలోపంతో పురాతనమైన ముత్యాలమ్మ ఆలయం శిథిలావస్థకు చేరుకుందని బస్తీవాసులు, పలువురు భక్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన నాగులూరి సాయిబాబా ఆలయ నిర్మాణం, అభివృద్ధికి తనవంతు ఆర్థికసాయం అందిస్తానని, ఈనెల 16వ తేదిన జరిగే బోనాల జాతర తర్వాత అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు నాగు లూరి సాయిబాబా స్పష్టం చేశారు. ఆలయ నిర్వాహకులు, బస్తీవాసులు ఆయ నకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్ర మంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రకాశరావు, రవీందర్, రామ్‌చందర్, టి. కుమార్, నవీన్,, శాంతమ్మ, పోచమ్మ, రేణుకలతో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : కొంతం దీపిక

జిహెచ్ఎంసి కార్యాలయంలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, జూలై 11 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతో షాలతో ఆరోగ్యంగా జీవిం చాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. బోనాల ఉత్స వా లను పురస్కరించు కొని సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని జిహెచ్ ఎంసి జోనల్ కార్యాల యం ప్రాంగణంలోని మహంకాళి దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ఈ సందర్భంగా భాగ్య నగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ప్రకాశ్, యూనియన్ నాయకులు నర్సింగ్ రావ్,జహింగీర్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

కంటోన్మెంటోన్మెంట్, జూలై 11 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యా ర్థులు విద్యావరంగా అభివృద్ధి చెందాలని, అటు వంటి వారికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని బృక్ బాండ్ కాలనీ అధ్యక్షురాలు సత్యవతి, కార్యదర్శి సుజాత, ప్రతినిధి ప్రియలు తెలిపారు. మంగళవారం పికెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు 5వ వార్డు బృక్ బాండ్ కాలనీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ, శారధ, సరస్వతీ, లక్ష్మి, కార్తీకేయ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి : మన్నె క్రిషాంక్

తిరుమలగిరి, జూలై 11 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్ అన్నారు. మంగళవారం తన జల్సాల కోసం ఆమెరికా పర్యటనకు వెళ్లి రైతులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌పై అనుచిత వాఖ్యలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై కంటోన్మెంట్ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిలో ఎల్ఐసి బిల్డింగ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నెక్రిషాంక్ ఆధ్వర వ్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను విద్యుత్ స్థంబానికి కట్టివేసి గుడ్లతో కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రిషాంక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నందు, ఈశ్వర్, సునీత, బి.రాజు, శ్రీను, ఎంపీ రాజు, గణేష్, సాయి, శేఖర్, మోనీ, రఘు, ఎం.నాగరాజు, కిట్టు, రాఖేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండగ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బోనాల చెక్కులను అందచేస్తున్న దృశ్యం

గోషామహాల్, జూలై 11 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేవి పండుగలని,వాటిని గొప్పగా జరుపు కోవాలని రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమల అభివృద్ధిశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం బొగ్గుల కుంటలోని దేవాదాయశాఖ కార్యాలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కింద గోషామహాల్,మలక్‌పేట నియోజక వర్గాల పరిధిలోని 301 దేవాలయాలకు 89లక్షల 60వేలరూపాయల విలువైన చెక్కు లను పంపిణి చేశారు. ఈ సంవత్సరం దేవాలయాలకు ఆర్థిక సహా యం కింద 15కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గోషామహాల్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.రాజాసింగ్,దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ మాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్,కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్,రాకేష్ జైస్వాల్,డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,గోషామహాల్ నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్,మాజీ కార్పొరేట ర్లు పి.మమ తసంతోష్‌గుప్త, పరమేశ్వరిసింగ్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్,ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ-మహంకాళి దేవాలయాల బోనాల ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ మెహిదీపట్నం.. కార్వాన్ సబ్జిమండి నల్లపోచమ్మ-మహంకాళి ఉమ్మ డి దేవాలయాల బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను మంగళ వారం పశుసంవర్ధశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను ప్రజలందరు గొప్పగా జరుపుకోవాలన్నారు. ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుడగా ప్రకటించడంతో పాటు ఉత్సవాల నిర్వహాణ కోసం ఆర్థిక సహాయం కూడా అందజేస్తుందన్నారు. ఈ సంవత్సరం ఆర్థిక సహాయం ముందుగానే ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ప్యాట నందకిషోర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యాదర్శి కుడుముల రాకేష్, కోశాదికారి కట్ట శ్రీనివాస్, సలహాదారులు కట్ట రాజయ్య, కట్ట శివరాజ్, కట్ట శ్రీనివాస్, సలహాదారులు కట్ట రాజయ్య, కట్ట శివరాజ్, సేనాపతి చంద్రశేఖర్, జలగరి వేణు, గుడుమని అశోక్ కుమార్, బుర్రా వేణుకుమార్, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యాం సుందర్ దేవాలయ కమిటీ సభ్యులు మామిడి మల్లేశ్, చింత జయరామ్, కట్ట స్వామి, చాట్ల బాబూరావు, సేనాపతి మన్మథుడు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మంగళ్‌హాట్ డివిజన్ కో ఆర్డినేటర్‌గా జి.శ్రీనివాస్‌యాదవ్

అష్టల్‌గంజ్, జూలై 11 ప్రభాతవార్త: బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలిసి గోషామహాల్ నియోజకవర్గంలో బిఆర్

భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధనకు ఏకం కావాలి : యాదగిరి

అడ్డగుట్టలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేస్తున్న ఏఐటియుసి నేతలు

అడ్డగుట్ట, జూలై 11 ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి కె.యాదగిరి తెలిపారు. మంగళవారం అడ్డగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికులు తప్పని సరిగా లేబర్ కార్డులు తీసుకోవాలన్నారు. సంఘం అధ్యక్షుడు గౌరి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాకాల యాదగిరి, కార్మిక సంఘం కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభయ హస్తం అందుకోండి

డిసిసి అధ్యకుడు నందికంటి శ్రీధర్

అల్వాల్, జూలై 11 ప్రభాతవార్త: కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం పేరిట మెడ్చెల్ మల్కాజిగిరి పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ నిర్వహిస్తున్న పాదయాత్ర 9వ రోజుకు చేరుకుంది. వెంక టాపురం డివిజన్ పరిధిలోని చిత్తారయ్య కాలనీ, వెంక టాపురం, వెస్ట్ వెంకటాపురం తదితర ప్రాంతాలులో ఆయన పార్టీ శ్రేణులుతో కలిసి పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అందించే సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజలులో పార్టీ పట్ల సానుకూల వాతావరణం కనిపిస్తోందన్నారు. బిఆర్ఎస్ బిజెపిలు ఆడుతున్న నాటకాలు ఇకనైనా కట్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, పవన్ శివకుమార్, సాయికుమార్, పద్మ, ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పుస్తకాలు, టిఫిన్ బాక్సులు, బ్యాగులు పంపిణీ

పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూలై 11,ప్రభాతవార్త: అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం వికలాంగులకు పుస్తకాల ను పంపిణీ చేశారు. గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలోవద్ద భవసార క్షత్రియ గ్రాడ్యూయేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి కాలేరు ముఖ్యఅతిథిగా హా జరై వికలాంగులకు పుస్తకాలతోపాటు,బ్యాగులు టిఫిన్‌బాక్సు లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో భవసార్ క్షత్రియ అసోసియేషన్ సెక్రటరీ అశ్విన్ కుమార్ పతంగే, ఇతర సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

అక్కన్న మాదన్న ఆలయంలో వైభవంగా రుద్ర హోమం

హోమంలో పాల్గొన్న ఆలయ కమిటి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పి.క్రాంతికుమార్,ఎస్.శైలజ దంపతులు

చార్మినార్,జూలై 11 ప్రభాతవార్త : 75వ వార్షిక బోనాల జాతర వ జ్రోత్సవాల ఉత్సవాలు సందర్భంగా హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న ఆలయంలో ఆలయ కమిటి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పి.క్రాంతికుమార్,ఎస్.శైలజ దంపతులు రుద్ర త్రిశతి హోమం,బిల్వార్చన పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయం కమిటి అధ్యక్షులు రాందేవ్ అగర్వాల్, కార్యదర్శి కె.దత్తాత్రేయ,కోశాధికారి ఎ.సతీష్,ప్రతినిధులు డి.ఆర్.ప్రభాకర్,ఏ.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఆల య పూజారులు రవి నారాయణ మూర్తి, గోపాల్ మహా రాజ్, సుధీర్ దీపక్ పండితుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

గజ్జల పాపమ్మ దేవాలయం కమిటి నూతన కార్యవర్గం

సమావేశంలో పాల్గొన్న శ్రీ గజ్జల పాపమ్మ దేవాలయం కమిటి ప్రతినిధులు

చార్మినార్,జూలై 11 ప్రభాతవార్త : చిన్న బజార్ శ్రీ గజ్జల పాపమ్మ, న్యూ మహంకాళీ దేవాలయం కమిటి కొత్త కార్యవర్గా న్ని ఏకగ్రీవంగా ఎన్నకున్నారు.మందిరం చైర్మన్‌గా మాచర్ల ప్రవీణ్ కుమార్ (బాక్సర్ రాజు) రెండవ సారి ఏకగ్రీ వంగా ఎన్ని కయ్యారు.సమావేశంలో పురానాపూల్ డివిజన్ కార్పొరేట ర్ సున్నం రాజ్‌మోహన్,దేవాలయం కమిటి ప్రతినిధులు నర్సింగ్‌రావు,శ్రీనివాస్,సునీల్ కుమార్,విశాల్, శ్రావణతో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయాల చైర్మన్లగా నియమితులైన మాచర్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన చిన్న బజార్‌లో వైభవంగా ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామని తెలిపారు.

నారాయణగూడ మెల్కోటే పార్కులో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో బోన్ మినిరల్ డెన్‌సిటీపై ఉచితవైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ రాజ్‌కుమార్, సంగీత, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణంరావు, వరకుమార్ గుప్తా, లక్ష్మీనారాయణ

కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం

కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నేతలు

అల్వాల్, జూలై 11 ప్రభాతవార్త: సీఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ అవినీతిని ప్రధాని మోదీ ప్రోత్స హిస్తున్నారని అల్వాల్‌లో పోస్టర్‌లు ప్రత్యక్షం అవడం స్వల్ప ఉద్రిక్తతలకు దారి తీసింది. పోస్టర్‌లు కాంగ్రెస్ పార్టీ సృష్టి అని భారతీయ జనతాపార్టీ శ్రేణులు మండి పడ్డాయి, నిరసనలుతో మంగళవారం హోరెత్తించాయి. గోల్నాక అల్వాల్, పోలీసు స్టేషన్, జిహెచ్ ఎంసి కార్యాలయం,ఓల్డ్ అల్వాల్, తదితర ప్రాంతాలులో పోస్టర్‌లు వెలిశాయి. దేశ ప్రజల ఆరాధ్య నాయకుడిగా ప్రధానికి పేరు ఉందనే విషయాన్ని గుర్తించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వికె మహేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ బలమైన శక్తిగా అవతరించిన నేపథ్యంలో ప్రధానిపై అసత్య ఆరోపణలు చేయడం ద్వారా సాధించేది ఏమీ ఉండదని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్ పార్టీ తమకు ఉన్న నీచమైన సంస్కృతిని మరోసారి బయట పెట్టిందన్నారు. ఈ మేరకు అల్వాల్ పోలీసులకు బిజెపి నేతలు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు దండుగుల వెంకటేష్, క్రిష్ణారెడ్డి, శేఖర్, మల్లిఖార్జున్ గౌడ్, మహేందర్ రెడ్డి, గోపి కరుణశ్రీ, పద్మజ రెడ్డి, కార్తీక్ గౌడ్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తలసానికి అంబర్‌పేట్ దేవస్థాన సమితి ఆహ్వానం

మంత్రికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న జ్ఞానేశ్వర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్

హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త: అంబర్‌పేట్ దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన జరిగే బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్‌ను అంబ ర్‌పేట్ దేవస్థాన కమిటీ ఆహ్వానించింది. ఈమే రకు మంగళవారం సమితి చైర్మన్ జ్ఞానేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంత్రిని కలిసి ఆహ్వా నపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఛీఫ్ అడ్వ యిజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, వైస్‌ప్రెసిడెంట్ రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి చంగలిసుధాకర్, పంజాల గిరిధర్‌గౌడ్, దోమకొండ కిశోర్ తదితరులు ఉన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

అల్వాల్, జూలై 11 ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా వెలిసే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని అల్వాల్ పట్టణ టౌన్ ప్లానింగ్ ఎసిపి విజయశ్రీ స్పష్టం చేశారు. మంగళవారం కిష్టమ్మ ఎన్‌క్లేవ్‌లోని ఓ భవంతిలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన వాటిని కోర్టు ఆదేశాలు మేరకు సిబ్బంది కూల్చి వేశారు. ఆదర్శనగర్‌లో అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు చేపట్టాలని ఎసిపి పేర్కొన్నారు. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన దానిలో నిర్మాణాలు చేపట్టరాదని తెలిపారు. సెల్లార్‌లులో వ్యాపార సముదాయాలుపై నిబంధనలు ప్రకారం చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి రాజజేందర్ గౌడ్, రాజు, సాయి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మను దర్శించుకున్న అధికారులు, కార్పొరేటర్లు

బంగారు మైసమ్మ అమ్మవారికి సమర్పించే పట్టుచీరను నేసేందుకు సిద్ధం చేసుకున్న మగ్గంను పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 11 ప్రభాతవార్త: మధురానగర్‌లోని శ్రీబంగారు మైసమ్మ అమ్మవారు మంగళవారం శాఖంబరి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చా రు. ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా చైర్మన్ గుర్రం పవన్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో అమ్మ వారిని వివిధ రకాల కూరగా యలతో అలంకరించి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి సమర్పించను న్న పోచంపల్లి పట్టుచీరను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మగ్గంపై తయారు చేసే పనులను ప్రారంభించారు. పట్టుచీర మగ్గంపనులు గురువారం సాయం త్రానికి పూర్తిచేసి శుక్రవారం అమ్మవారికి సమర్పించనున్నట్లు పవన్‌కుమార్ గౌడ్ తెలిపా రు. ఈ పూజలలో జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఈఈ ఆశాలత, కార్పొరేటర్‌లు సామలహేమ, కందిశైలజ, వారాసిగూడ పోలిస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ధనశేఖర్, ప్రకాశ్, ప్రమోద్, బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్, వెంకటేషన్‌రాజు, జగదీష్, శైలేందర్, మిట్టపల్లి బాబురావులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా : రామక్రిష్ణ



కృష్ణానగర్ కట్టమైసమ్మ బస్తీలో పర్యటిస్తున్న కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

బేగంపేట జులై 11,ప్రభాత వార్త : కంటోన్మెంట్ నియోజ కవర్గం పరిధిలోని వార్డు 2 కృష్ణ నగర్ కట్ట మైసమ్మ బస్తీలో మంగళవారం కంటో న్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యులు జె.రామకృష్ణ ఆధ్వ ర్యంలో బీ జే పీ బస్తీ బాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు భూ గర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్య స్తంగా ఉందని,తాగునీటి సమస్య తీవ్రంగా ఉందంటూ ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలు తెల్సుకున్న రామకృష్ణ స్పందిస్తూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కా రానికి వీలయినంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు అశోక్‌కుమార్,వార్డు 2 ఇంచార్జి సుశ్మిత,చిలకయ్య,జనార్ధన్, చిట్టిబాబు,సత్యనారాయణ, మల్లేష్,లక్ష్మణ్,ప్రభు, ఖదీర్,వెంకటేష్,శివ,విజయ్, వెంకట్,ఐలయ్య,మల్లేష్,రవి,అశోక్,జగన్‌రెడ్డి మహిళలు పాల్గొన్నారు.

నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో బోనాల ఉత్సవాలు

బోనాలు ఉత్సవాల్లో భాగంగా గ్రంథాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న ఉద్యోగ సంఘాల నేతలు రాజేందర్, ముజీబ్, ప్రసన్న రామ్మూర్తి

పాల్గొన్న టిఎన్జీఓ రాష్ట్ర నేతలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు

చిక్కడపల్లి, జూలై 11 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ టిఎన్జీఓ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శాగంటి అయోద్య, బొల్లం మహేం దర్ ఆధ్వర్యంలో సోమ వారం గ్రంథాలయం ఆవరణలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో బోనాలు ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయపరిషత్ చైర్మన్ అయాచితంశ్రీధర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న రామ్మూర్తి, టిఎన్జీఓ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, టిఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, కార్యదర్శి విక్రమ్, పౌరగ్రంథాలయాల డైరెక్టర్ శ్రీనివాస్‌చారి, టిఎన్జీఓ పూర్వ నేత దేవీప్రసాదరావు, కారం రవీందర్, తెలంగాణ ప్రజా గ్రంథాలయ అభివృద్ధి సంఘం అధినేత కొక్కుల దేవేందర్, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ, లైబ్రరీ జేఏసీ చైర్మన్ కొక్కుల దేవేందర్, సోమ శివయ్య, బుచ్చయ్య, సంఘం సభ్యులు వెంకటేశ్ యాదవ్, మదన్మోహన్, కృష్ణారెడ్డి, రామ్మోహన్, సుభేష్ కుమార్, శ్రీనివాసులు, హరిబాబు, వరప్రసాద్, నరేందర్, మహేష్, మాధవి, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, ప్రజలు, ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని వక్తలు పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతే మన పండుగలకు గుర్తింపు

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, జూలై 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతే మన సంస్కృతి, సాంప్రదాయాలకు, మన పండుగలకు గుర్తింపు వచ్చిం దని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. మంగళవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని దేవునితోట భవానీ శంకరాలయంలో బోనాల పండుగ సందర్భంగా దేవాలయాల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించే చెక్కులను ఆయన కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, ముషీరాబాద్ కార్పోరేటర్ ఎం.సుప్రియా నవీన్‌గౌడ్, గాంధీనగర్ కార్పోరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్, రాంనగర్ కార్పోరేటర్ రవిచారిలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడూ బోనాలు పండుగ అయిన తరువాత అందించే చెక్కులు ఈసారి బోనాల పండుగకు ముందే అందించటం ఆనందంగా ఉందని అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో 93 లక్షల రూపాయల విలువైన 178 చెక్కులను వివిధ దేవాలయాలకు అందచేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగ అత్యంత ప్రాధాన్యత కలిగిన పండుగ అని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని దేవాలయాల వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి ఏ.సి.కృష్ణ, దేవాలయ ఈవో జ్యోతి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, వివిధ దేవాలయాల ఛైర్మన్‌లు ఆర్.శ్రీనివాస్, ముచ్చకుర్తి ప్రభా కర్, ఎయిర్టెల్ రాజు, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ప్రసాద్, రాకేష్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, వల్లాల శ్యాం యాదవ్, బీజేపీ నాయకులు వెంకటేష్, ఏ.వినయ్‌కుమార్, పూస రాజు, ఎం.నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నడిపిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

యూసుఫ్‌గూడ, జూలై 11, ప్రభాతవార్త : అక్రమంగా బెల్ట్ షాపులను నడిపిస్తున్న ఇద్దరు వ్యక్తులపై బోరబండ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు అయింది. వినాయక రావు నగర్‌లో నివాసముంటున్న ఓ వ్యక్తి మద్యం అమ్ముతుండటంతో 223 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బంజార నగర్‌లో నివ సించే ఓ మహిళ వద్దనుంచి 247 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ యాక్ట్ కింద కేసునమోదు చేసినట్లు బోరబండ సిఐ కె.రవికుమార్ పేర్కొన్నారు.

వెంగళరావునగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బిట్ల సుశీష్ కుమార్

యూసుఫ్‌గూడ, జూలై 11, ప్రభాతవార్త : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి వెంగళరావునగర్ డివిజన్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిట్ల సుశీష్ కుమార్ రెండవసారి నియమించడ్డారు. గతంలో ఆయన ఇదే డివిజన్‌కు అధ్యక్షుడి గా కొనసాగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎప్పటికపుడు ప్రజా సమస్యల కోసం పోరాటం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం జరిగిందని తన సేవలను గుర్తించి రెండో సారి కూడా అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, జూబ్లిహిల్స్ మాజీ శాసన సభ్యులు పి. విష్ణువర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి పార్టీ గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

రాజమండ్రిలో జరిగిన టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వారిని అభినందిస్తున్న గ్రాండ్ మాస్టర్ మురళీ కృష్ణంరాజు

కరాటే నిత్య సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

గ్రాండ్ మాస్టర్ పూసపాటి మురళీకృష్ణం రాజు

నార్సింగి, జూలై 11 ప్రభాతవార్త : కరాటే విద్య నిత్య సాధనతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని షాడోస్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పూసపాటి మురళీ కృష్ణం రాజు పేర్కొన్నారు. మంగళవారం గండిపేట మండలం హైదర్షాకోట్‌లోని కరాటే గ్రౌండ్‌లో రాజమండ్రిలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ లెవెల్ కుంగ్‌ఫూ అండ్ కరాటే చాంపియన్‌షిప్-2023లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ నేటి సమా జంలో ఆత్మరక్షణ విద్య నేర్చుకోవడం తప్పని సరిగ్గా మారిందన్నారు. ముఖ్యంగా బాలికలు, యువతులు ఈ కరాటే విద్యను నేర్చుకుంటే, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు వారి కాళ్లు, చేతులనే ఆయుధాలుగా మార్చుకొని మాన, ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. నిత్యం కరాటే సాధన చేసే వారు చురుగ్గా మారుతారని, దీంతో అటు చదువుల్లో కూడా రాణించవచ్చన్నారు. . రాజమండ్రిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 17.పసిడి, 10.రజత, 3.కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్లుగా నిలువడం గర్వంగా ఉందని మాస్టర్ మురళీ కృష్ణంరాజు పేర్కొన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బోనాల నిర్వహణకు ఏర్పాట్లు

బోనాల పండుగ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బిస్వా, ఈచిత్రంలో జిహెచ్ఎంసి పక్షనేత జి.శంకర్‌యాదవ్, రాకేష్‌జైస్వాల్‌లు

బేగంబజార్, జూలై11 ప్రభాతవార్త: దశాబ్దాల చరిత్ర కలిగిన గౌలిగూడ మహంకాళి అమ్మవారిబోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గాను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా తెలిపారు.ఈ మేరకు మంగళవారం గౌలిగగూడలోని అమ్మవారి దేవాలయం అవరణలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాల అధికారులు,జిహెచ్ ఎంసి పక్షనేత, ఆలయం ట్రస్ట్ చైర్మన్ గొంటి శంకర్ యాదవ్,జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్,ఆలయ ట్రస్ట్ సభ్యులతోకలిసి పండుగ పనులపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ బోనాలతో కలిపి ఈనెల 16,17 తేదిలల్లో జరిగే అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కు మార్‌గౌడ్,అఫ్జల్‌గంజ్ సిఐ బుర్రా చిట్టి పాల్గొన్నారు

సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

చాంద్రాయణగుట్ట, జూలై 11 ప్రభాతవార్త : గౌలిపురా డివిజన్ రాజ్‌పాల్ నగర్‌లో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి డివిజన్ బిజెపి అధ్యక్షులు రఘుకాంత్, సుమన్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, అర్జున్ ఆర్య, జె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరీ అలంకరణలో ఉప్పుగూడ మహంకాళి అమ్మవారు

చాంద్రాయణగుట్ట, జూలై 11 ప్రభాతవార్త : ఉప్పుగూడ మహంకాళి ఆలయంలో 74వ వార్షిక బోనాల జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధల తో జరుగుతున్నాయి. ఆలయ కమిటీ అధ్య క్షులు జనగామ మధుసూధన్ గౌడ్ ఆధ్వర్యం లో ఉదయం అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్ర మాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నా యి. ఉత్సవాలలో భాగంగా మంగళ వారం మహంకాళి అమ్మవారు వాసవి కన్యకా పరమేశ్వరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయానికి పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

త్రిష్య రాఘవన్ కర్ణాటక గానగోష్ఠి

చిక్కడపల్లి, జూలై 11 ప్రభాతవార్త: యువప్రతిభా ప్రోత్సాహం కింద వంశీ ఇంటర్నేషనల్ ప్రముఖ మహిళా సాంస్కృతతిక సంస్థ రాగసప్తస్వరమ్ సంయుక్త ఆధ్వర్యంలో 14న త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో యువగాయని 'త్రిష్య రాఘవన్'చే కర్ణాటక గానగోష్ఠి నిర్వహించబోతున్నట్లు వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు వివరించారు. భారతదేశానికి చెందిన త్రిష్య అమెరికా పౌరసత్వంతో అక్కడ ఉత్తర కరోలినాలో విద్యనభ్యసిస్తూ ప్రమీలరాణి వద్ద శిక్షణలో శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారని, ఆమె తల్లిదండ్రులు సమంత-రాఘవన్ శ్రీనివాస్‌లు సంగీత అభిమానులు. ఈ సందర్భంగా ఆ రోజు జరిగే కార్యక్రమంలో అతిథులుగా ప్రముఖ గాయనీ శ్రీనిధి తిరుమల, వాయులీన కళాకారుడు అశోక్ గురజాలే పాల్గొంటారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
కులి ఖుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్ GHMC

నిట్ నం.టెండర్ ప్రకటన నం.05/CE/QQSUDA/2023-24, (2వ పిలుపు) తేది: 11.07.2023
పని పేరు: మూసీ నదిపై అప్టల్‌గంజ్ వద్ద ప్రముఖమైన కాలినడక వంతెన నిర్మాణం. మొత్తం (రూ.కోట్లలో) 40.00, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ, సమయం: బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం: తేది 13.07.2023 మ.3.30 గం, డౌన్‌లోడ్ ముగింపు తేది: 22.07.2023 సా.04.00 గం, బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: తేది 22.07.2023 సా.04.30 గం, బిడ్స్ తెరుచుట: తేది 22.07.2023 సా.04.45 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: శ్రీ జి. గురువీర ఛీఫ్ ఇంజినీర్, QQSUDA, దారులషిఫ, హైదరాబాద్ 9989488572. మొత్తం: రూ.40.00. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్: @https://eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.4147-PP/CL/Advt/1/2023-24, తేది: 11.07.2023 సం/- ఛీఫ్ ఇంజినీర్, QQSUDA

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక

జల్‌పల్లి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 100 కోట్లతో అభివృద్ధి: మంత్రి సబితారెడ్డి

శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రితో సెల్ఫీ తీయించుకుంటున్న మహిళలు

సరూర్‌నగర్, జూలై 11 ప్రభాతవార్త: జల్‌పల్లి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. మహేశ్వరం నియోజక వర్గం కిందకు వచ్చే జల్‌పల్లి మున్సిపాలిటీలో మంగళవారం పర్యటించిన మంత్రి వివిధ వార్డుల్లో రూ.4 కోట్లతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జల్‌పల్లి మున్సిపాలిటీని నియోజకవర్గంలోని కార్పొరేషన్లు, డివిజన్లకు ధీటుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించి ఆ దిశగా పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి ప్రజల దీర్ఘకాల సమస్యలను పరిష్కరిస్తూనే మరో వైపు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆమె వివరించారు. ప్రజలకు కావాల్సిన కనీస వసతులతో పాటు రహదారుల విస్తరణ, అభివృద్ధి, చెరువుల సుందరీకరణ, పార్కులకు ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో సమస్యలు లేని మున్సిపాలిటీగా జల్‌పల్లిని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఇక్కడి ప్రజలు కోరుకున్న అభివృద్ధిని చేసి చూపెడుతానని సబితారెడ్డి తెలిపారు. శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులను త్వరలో పూర్తయ్యేటట్లు చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మన్ ఫర్హానా నాజ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్, ఎంఐఎం నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం

ఉప్పల్, జూలై 11 ప్రభాతవార్త : ఉప్పల్ భరత్‌నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, జిల్లా అర్బన్ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, సీనియర్ నేతలు శామీర్‌పేట ధర్మారెడ్డి, గొరిగె కృష్ణ, మార్నెని పణీందర్, రావుల బాలకృష్ణగౌడ్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, బొంగు రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

పెన్షనర్ల మహాధర్నాను విజయవంతం చేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న పెన్షనర్స్ జెఏసి ప్రతినిధులు

వనస్థలిపురం, జూలై 11 ప్రభాతవార్త : పెన్షనర్ల సమస్యలపై ఈ నెల 12న ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. వనస్థలిపురంలో తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ 85 జిల్లాల ప్రతినిధుల సంయుక్త జేఏసీ చైర్మన్ లక్ష్యయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ టి.సుభాకర్‌రావు మాట్లాడారు. పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలన్నారు. ప్రతి జిల్లాలో రెండు వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి డాక్టర్లు, అందుబాటులో ఉంచాలని, జూలై నుంచి పీఆర్‌సీ ప్రకటించి మధ్యంతర భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కృష్ణమూర్తి, తులసి సత్యనారాయణ, పి.జయప్రకాష్‌రావు, నర్సింగ్‌రావు, ప్రసాద్, జ్ఞానేశ్వర్, అరుణ, నాగేశ్వర్‌రావు, రామారావు పాల్గొన్నారు.

మంత్రి సబిత వల్లే మీర్‌పేట్ అభివృద్ధి: మేయర్

సరూర్‌నగర్, జూలై 11 ప్రభాతవార్త: మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషి వల్లే మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చెందుతున్నదని మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లోని 38వ డివిజన్ ప్రగతి కాలనీలో రూ.5 లక్షల హెచ్ఎండిఎ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను మంగళవారం వారు కమీషన్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇఇ గోపినాథ్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే మీర్‌పేట్ కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు వస్తున్నాయని అన్నారు. చెరువుల సుందరీకరణ, రహదారుల విస్తరణ, అభివృద్ధి ఘనత సబితారెడ్డిదేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్ల పక్ష నాయకుడు అర్కల భూపాల్‌రెడ్డి, బిజెపి కార్పొరేటర్ బచ్చనమోని పద్మ నర్సింహ యాదవ్, సిద్దాల బాలప్ప, సిద్దాల పెద్ద బీరప్ప, భాగ్యనగర్ మాజీ డైరెక్టర్ సిద్దాల అంజయ్య, సీనియర్ నాయకుడు దీప్‌లాల్ చౌహాన్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు మధురా ట్రస్ట్ చేయూత

ఉప్పల్, జూలై 11 ప్రభాతవార్త : మధురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు చేయూత అందిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హబ్సిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో మధురా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడీ మెటిరియల్, ప్లేట్లు అందజేశారు. అనంతరం జరిగిన కారక్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని విద్యార్థులకు చేయూత అందిస్తున్నామన్నారు. అర్థికంగా చదువుకోలేని వారికి ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు తన వంతు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిక్షపతి, మైనార్టీసెల్ కార్యదర్శి సంజయ్‌జైన్, డివిజన్ అధ్యక్షుడు కాలేరు జైనవీన్, వంజతి సంతోష్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, మురళీకృష్ణ, శ్యాంకుమార్, శాంసన్, గజ్జల రాజు, శ్రవణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్వాహకులకు చెక్కుల పంపిణీ

ఆలయ నిర్వాహకులకు చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జూలై 11 ప్రభాతవార్త : మూసారాంబాగ్ డివిజన్‌లోని పలు దేవాలయాల నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఎండోమెంట్ కార్యాలయంలో ఎండోమెంట్ అధికారి కె.గోవర్ధన్ సమక్షంలో పలు దేవాలయాల ప్రతినిధులకు ఆమె చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రతినిధులకు చెక్కులను అందజేశామన్నారు. మొదటి దశలో 15 దేవాలయాలకు గాను సుమారు రూ. 4 లక్షలవరకు నిధులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు వినయ్, శ్రీకాంత్, యాదగిరి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో రోడ్లపై ప్రవహిస్తున్న డ్రైనేజీ

ఆందోళనలో ప్రజలు - పట్టించుకోని అధికారులు

మలక్‌పేట, జూలై 11 ప్రభాతవార్త : మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో రోడ్లపై డ్రైనేజీ నీరు మ్యాన్ హోళ్లనుండి పొంగి ప్రవహిస్తుండడంతో అపరిశుభ్రంగా తయారవడంతోపాటు దుర్గంధం వెదజల్లుతుండడంతో వినియోగదారులు, వ్యాపారస్తులతోపాటు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోనే ప్రముఖ మార్కెట్లలో ఒకటిగా పేరుగాంచిన మలక్‌పేట మార్కెట్‌లో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. కాగా నిత్యం మార్కెట్‌లో ఏదో ఒక ప్రాంతంలో డ్రైనేజీ నీరు పొంగి ప్రవహిస్తుండడంతో రైతులు, వ్యాపారస్తులు, వినియోగదారులు, సిబ్బంది తదితరులు ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత మార్కెట్ కమిటీ అధికారులు, జలమండలి అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ శాశ్వతంగా సమస్యల పరిష్కారం కావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. పలుమారు సంబంధిత అధికారుల దృష్టికి డ్రైనేజీ సమస్యను తీసుకువచ్చి పరిష్కరించాలని కోరినప్పటికీ ఎటువంటి ప్రయోజనం కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. వరాకాలం మూలంగా డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తుండడంతో అంటువ్యాధులు ప్రబలి అనారోగ్యం బారిన పడే ప్రమాదముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బోనాల పండుగ సందర్భంగా డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

బోనాల ఉత్సవాలు సంస్కృతి సాంప్రదయాలను ప్రతిబింబిస్తాయి: హోంమంత్రి మహమూద్ అలీ

పూజలు నిర్వహిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, భూమేష్, రవికాంత్

మలక్‌పేట, జూలై 11 ప్రభాతవార్త : బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. హైదరాబాద్ నగర వ్యసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బంగారు మైసమ్మ ఆలయ నిర్వాహకులు మైల రవికాంత్ ఆధ్వర్యంలో నాగోల్ శ్రీ వెంకటరమణ కాలనీలోని బంగారు మైసమ్మ ఆలయంలో జరిగిన బోనాల ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అంతకుముందు హోంమంత్రి మహమూద్ అలీకి స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. సిఎం కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, వైస్ చైర్మన్ భూమేష్, లాయఖ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో 3 రోజులు అంతరాయం

ఉప్పల్, జూలై 11 ప్రభాతవార్త : ఉప్పల్ వెలుగుగుట్ట మంచినీటి రిజర్వాయర్ పైప్‌లైన్ రిపేరు కారణంగా ఈనెల 11వ తేది నుంచి 13 వరకు నీటి సరఫరా నిలిపివేస్తామని హబ్సిగూడ జలమండలి మేనేజర్ ఎండి.అసిఫ్‌అలీ తెలిపారు. ఉప్పల్ ఐడిఏ, గ్రీన్‌హిల్స్ కాలనీ తదితరప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

హబ్సిగూడలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జూలై 11 ప్రభాతవార్త : హబ్సిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎఇ ఎన్.రాంరెడ్డి తెలిపారు. హబ్సిగూడ పరిధిలోని కాకతీయనగర్, స్ట్రీట్ నెం.3 నుంచి 7 వరకు ఉదయం పది గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. హెచ్ఎంటి నగర్ పరిధిలోని సర్వతినగర్, బాపూజీనగర్ తదితర ప్రాంతాల్లో సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

ఈనెల 23న కొత్తపేట గ్రామంలో బోనాలు

ఎల్.బి.నగర్, జులై 11 ప్రభాతవార్త : కొత్తపేట గ్రామంలో ఈనెల 23వ తేదీన బోనాల ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు మహంకాళి దేవాలయం కమిటీ సబ్యులు తెలిపారు. బోనాల ఉత్సవాలకు సంబంధించి దేవాలయం కమిటీ సబ్యులు గ్రామ పెద్దలు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు బోనాల ఉత్సవ కార్యక్రమాలు కొత్తపేట గ్రామంలో నిర్వహించేందుకు గ్రామ పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 20వ తేదీన గౌడ కులస్తుల కాటమయ్య బోనాలు, 23వ తేదీన కొత్తపేట గ్రామ బోనాల ఉత్సవాలు, 24వ తేదీన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామపెద్దలు జోగుపర్తి వెంకటేష్‌గుప్తా, బూర్గుల రామేశ్వర్ గౌడ్, తాళ్ల శ్రీశైలంగౌడ్, తోట శ్రీనివాస్‌యాదవ్, శశిపటేల్, కొమ్ము బాబు, బొడ్డుపల్లి కృష్ణ, ఎన్.సంజయ్, మహంకాళి దేవాలయం ప్రధాన కార్యదర్శి లింగాల నరేందర్‌గౌడ్, కోశాధికారి కాటా అశోక్‌గౌడ్, కార్యవర్గ సబ్యులు లింగాల నర్సింగ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : కార్పోరేటర్ శాంతిశేఖర్

కార్పోరేటర్ శాంతిశేఖర్‌కు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న నూతన ఆశావర్కర్లు

నాచారం, జూలై 11 ప్రభాతవార్త : గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆశా వర్కర్ల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటుందని నాచారం కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన 24 మంది ఆశా వర్కర్లు మంగళవారం వార్డుకార్యాలయంలో కార్పోరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున 2వేల జనాభాకు ఒక ఆశా వర్కర్‌ను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి, అలేఖ్య, మహేశ్వరీ, భాగ్యలక్ష్మి, కవిత, సుమాదేవి, విజయలక్ష్మి, జ్యోతిర్మయి, యమున, పార్వతి తధతరులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో గ్రామ దేవతల ఆలయాల పరిసరాల్లో పరిశుభ్రత పనులు

సరూర్‌నగర్, జూలై 11 ప్రభాతవార్త: బాలాపూర్‌లో బోనాల పండుగ నేపథ్యంలో గ్రామ దేవతల ఆలయాల పరిసరాల పరిశుభ్రత పనులు ప్రారంభమయ్యాయి. ఈ గ్రామంలో ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిబోనాలు జరిగిన ఆదివారం తర్వాత వచ్చే మొదటి గురువారం బోనాలు నిర్వహిస్తుండడం ఆచారంగా వస్తున్నది. ఈ క్రమంలో పండుగ వస్తున్నందున గ్రామ దేవతల ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. అదే విధంగా ఆలయాలకు వచ్చే రహదారుల్లో చెత్తా చెదారాన్ని, పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక పన్నాల లక్ష్మారెడ్డి కాలనీలో ఉన్న ఆలయ పరిసరాల్లో జెసిబితో శుభ్రం చేసే పనులను బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డిలు పరిశీలించారు.

నిరు పేద వధువులకు సిఎం కేసీఆర్ అండ : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, దయానందగుప్తా తదితరులు

ఎల్.బి.నగర్, జులై 11 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసీఆర్ పేదవధువులకు అండగా నిలుస్తున్నారని ఎల్బీనగర్ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాధిముబారక్ పథకం ఓ వరమని అర్హులైన ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. సరూర్‌నగర్, ఉప్పల్ మండలాలకు చెందిన 90మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్‌చెక్కులను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, ఉప్పల్ తహసిల్దార్ గౌతమ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేదలకు ఆర్థికంగా ఆసర అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఉపతహశీల్దార్ అవనీష్‌కుమార్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

ఉప్పల్, జూలై 11 ప్రభాతవార్త : తెలంగాణ తొలి చీఫ్ ఇంజనీర్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి సందర్భంగా ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఇంజనీర్స్‌డేగా జరుపుకుంటున్న ఈ వేడుకల్లో డిసి అరుణ కుమారి, ఇంజనీర్ ఎల్.నాగేందర్,డిఇ నిఖిల్‌రెడ్డి, నాగమణి, ఎఇ రాజ్ కుమార్, సాయికిరణ్, శ్వేత, జ్యోతి, టౌన్ ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, పలువురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. తెలంగాణ తొలి ఇంజనీర్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేడు రవీంద్ర భారతిలో శోభన్‌బాబు అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

ఎల్.బి.నగర్, జూలై 11 ప్రభాతవార్త : ప్రముఖ సినీనటుడు శోభన్‌బాబు అభిమానులకు దూరమై 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శోభన్ బాబు అభిమానుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నగరంలోని రవీంద్ర భారతిలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వాణిగిరిజా సంగీత నాటక కళా సమితి అధ్యక్షుడు, శోభన్‌బాబు జీవిత కాలపుఅభిమాని చల్లగాని వెంకట్‌రాజు, ఆహ్వాన కమిటీ సబ్యులు మిరియాల చంద్రశేఖర్, గట్ల రవీంద్ర తెలిపారు. దశాబ్దాల పాటు తెలుగు చలనచిత్ర రంగంలో అనేక ఉత్తమ పాత్రలు పోషించి శోభన్‌బాబు ఎందరికో ఆదర్శంగా నిలిచారని తెలిపారు. శోభన్‌బాబు మహోన్నతమైన వ్యక్తిత్వం గురించే కాకుండా ఆయన అభిమానుల నిస్వార్థ సేవానిరతి గురించి వెంకట్‌రాజు రాసిన స్థితప్రజ్ఞుడు అనేపుస్తకాన్ని రవీంద్రభారతిలో ముఖ్యఅతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, పలు విభాగాలకు చెందిన కార్పొరేషన్ చైర్మన్లు హాజరవుతారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీసీలకు 60 సీట్లు కేటాయించాలి : కాటం

సమావేశంలో మాట్లాడుతున్న కాటం నరసింహయాదవ్ తదితరులు

ఎల్.బి.నగర్, జులై 11 ప్రభాతవార్త : వచ్చే శాసనసభ ఎన్నికలలో బీసీలకు 60 సీట్లు కేటాయించాలని బిసి కులసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహయాదవ్ డిమాండ్ చేశారు. నాగోల్‌లో మంగళవారం జరిగిన బీసీ కులసంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి తాము ప్రణాళిక రూపొందించామన్నారు. ఈనెల 18వ తేదీన మన్సురాబాద్ చౌరస్తాలోని సకులశాలి భవన్లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. బీసీలను తరగతులుగా విభజించి అణచివేతకు గురిచేసి వెనకకు నెట్టేశారని ఐక్య పోరాటం ద్వారానే సమస్యలు సాధించుకోవాలన్నారు. 52శాతం బీసీలు ఉన్న రాష్ట్రంలో సామాజిక తెలంగాణ పేరిట బీసీలకు ఎటువంటి సహాయసహకారాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని, ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో ధ్రువీకరించారని తెలిపారు. బీసీలకు 19 కులవృత్తులు ఉంటే కేవలం 11కు కుదించారని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యోతిరావుపూలే పేరుతో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంచాలని కార్పొరేషన్ ద్వారా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలలో బీసీ ముఖ్యమంత్రిని పార్టీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథ్‌ముదిరాజ్, బాలప్రకాష్, ప్రధానకార్యదర్శి గుండ్ల ఆంజనేయ గౌడ్, దావా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వడ్డగోని అంజయ్యగౌడ్, ఆదినారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే ధ్యేయం : దేప భాస్కర్‌రెడ్డి



భాస్కర్‌రెడ్డిని కలిసిన మనోహర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, జులై 11 ప్రభాతవార్త : రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ ధ్యేయమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ కాపాటి పాండురంగారెడ్డి మంగళవారం దేప భాస్కర్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడంతో వారిని శాలువాతో సన్మానించి పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, ధనరాజ్‌గౌడ్, తలాటి రమేష్‌నేత, బొడ్డుపల్లి మహేందర్, అక్బర్, పగడాల శ్రీశైలం,కల్యాణ్‌యాదవ్, శ్రావణ్, ఇస్మాయిల్, శ్రీను, శ్రీధర్, సలీం, సత్తి, కృష్ణ, హరి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే బేతి

ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ తదితరులు

ఉప్పల్, జూలై 11 ప్రభాతవార్త : కుటుంబ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు ప్రపంచజనాభా దినోత్సవం సందర్భంగా రామంతాపూర్ మల్టీపర్పస్ కమ్యూనిటిహాల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్, ఉప వైద్యాధికారి డా.నారాయణరావు, డా.ఆనంద్, డా.సంధ్య, డా.సరస్వతి, రఘునాద్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాతో మౌళిక వసతులు ఒక సవాల్‌గా మారుతున్నాయన్నారు. జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభా సమస్యలు, కుటుంబ నియంత్రణ, మాతా శిశు ఆరోగ్యం, గర్భ నిరోధక సాధనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జనాభాకు అనుగుణంగా వైద్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ బోగ ప్రకాష్ తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది సాలుబాయి, ఈశ్వర్, మంజుల విజయ్‌కుమార్, పలువురు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇ